శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## మహిళా సాధికారితే సీఎం చంద్రబాబు లక్ష్యం

- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త -వైద్యం** నగరంలోని 52వ డివిజన్‌లో బీసీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు డివిజన్ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కుట్టు శిక్షకులను వివరాలు అడిగి మంత్రి తెలుసుకున్నారు. మహిళా సాధికారితపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. జిల్లాలో 4967 మందికి మిషన్‌లు ఇవ్వటంతో పాటు శిక్షణ ఇప్పిస్తున్నామని, వృత్తిలో నైపుణ్యత పెంచేందు కోసం రోజుకి రెండు షిఫ్టుల్లో 72 మందికి ట్రైనింగ్ ఇస్తున్నామని అందులో ఒక్కొక్కరిపై రూ.21700 రూపాయలను ప్రభుత్వం వెచ్చించిందని తెలిపారు. 10 కోట్ల 80 లక్షల రూపాయలు కుట్టు మిషన్‌లు, శిక్షణకు నెల్లూరు జిల్లాకు కేటాయించామన్నారు. ఎంఎస్‌ఎంఈ నడుపుతున్న రమాదేవి ఆర్గనైజేషన్‌ని హైదరాబాద్‌లో పరిశీలించానని, 54వ డివిజన్‌లో 12 కోట్లతో ఎంఎస్‌ఎంఈ పార్కు భవనం కడుతున్నామన్నారు. 26 యూనిట్లలో 100 మందికి అవకాశం కల్పిస్తామని పరిశ్రమలు వస్తేనే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, కార్పొరేటర్ అస్మమొయిద్దిన్, ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్, మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇక్బాల్, జనరల్ సెక్రటరీ పాశ మొహిద్దిన్, సుధీర్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సింధూర్ ఎంఎస్‌ఎంఈ పార్క్‌గా నామకరణం

- పార్క్ శంకుస్థాపన లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

- భారత్ మాతాకి జై.. ఖబర్ధార్ ఖబర్ధార్ పాకిస్థాన్ అంటు నినాదాలు చేసిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మే 10, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో 60 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనున్న "భారత్ సింధూర్ ఎంఎస్‌ఎంఈ పార్క్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 60 ఎకరాల్లో ఎంఎస్‌ఎంఈ పార్క్ పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా ఉంది. భవిష్యత్లో మరింత విస్తరిస్తామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందలాది మందికి యువతకు ఉపాధి అవకాశం లభిస్తాయి అన్నారు. నెల్లూరు రూరల్ అమంచర్ల పార్కు భవిష్యత్ తరాలకు గుర్తుండేందుకు భారత్ సిందూర్ ఎంఎస్‌ఎంఈ పార్క్‌గా పేరు పెట్టావని తెలిపారు. పాకిస్థాన్ ఉన్మాదులు భారత దేశాన్ని ఉగ్రవాదంతో బయపెట్టాలని చూస్తే ఇక్కడ బయపడేవాళ్ళు లేరు అన్నారు. పాకిస్తాన్ భారత దేశంతో అనేక యుద్ధాల్లో ఓడినా బుద్ధి రాలేదు. కేవలం మూడు రోజుల్లోనే భారత దేశ పౌరుషాన్ని పాకిస్తాన్ రుచి చూపించారని తెలిపారు. పాకిస్థాన్‌తో యుద్ధంలో అమరుడైన మురళీ నాయక్ త్యాగాన్ని ఎప్పటికి మరచిపోము భారతీయులు ఎవరు మర్చిపోరు అన్నారు.

## రేషన్ కార్డుల సేవలు సద్వినియోగం చేసుకోండి

- రాష్ట్ర, పౌర సరఫరాల డైరెక్టర్ పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మే 10, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత సివిల్ సప్లయిస్లో అనేక సంస్కరణ తీసుకొని వచ్చిందని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి చెప్పారు. నగరంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. సివిల్ సప్లైస్‌లో బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు చేపట్టిందన్నారు. కొత్తగా రేషన్ డీలర్ల నియమకానికి చర్యలు చేపట్టిందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రేషన్ కార్డులకు నోచుకోని ఎందరికో కొత్త రేషన్ కార్డులను ఇవ్వడానికి నిర్ణయించిందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైందని చెప్పారు. జూన్ 7వ తేదీ వరకు బియ్యం క్వార్డుల కోసం సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. అనంతరం 21 రోజులలో కొత్త బియ్యం కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. బియ్యం కార్డుల జారీకి సంబంధించి 7 సేవలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కొత్త బియ్యం కార్డు జారీ, బియ్యం కార్డులో సభ్యుల చేరిక, బియ్యం కార్డులో సభ్యుల తొలగింపు, బియ్యం కార్డు విభజన, బియ్యం కార్డు సరెండర్, వంటి సేవలు అమల్లోకి వచ్చాయన్నారు. భర్తను కోల్పోయిన పిల్లలు లేని ఒంటరి మహిళ, కొత్తగా బియ్యం కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అదేవిధంగా భార్యను కోల్పోయి పిల్లలు లేని ఒంటరి పురుషుడు కూడా కొత్త బియ్యం కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయ సు ఉన్న అవివాహిక పురుషుడు లేదా మహిళ కొత్త బియ్యం కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. కొత్త బియ్యం కార్డు కోసం ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,ఓటర్ ఐడి,ఫోటోలతోదరఖాస్తు చేసుకోవాలన్నారు. బియ్యం కార్డులు కావలసినవారు, కార్డులో మార్పులు, చేర్పులు చేసుకోవాలనుకునే వారు గ్రామ, వార్డు సచి వాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు సంప్రదించాలన్నారు. కొత్త బియ్యం కార్డు కోసం రూ.24లను చెల్లించాల న్నారు. త్వరలో కొత్తగా రేషన్ షాపులో ఏర్పాటుతో పాటు రేషన్ డీలర్ల నియామకం చేపడతామన్నారు.

**టోల్ ఫ్రీ నెంబర్..** రేషన్ కార్డులకు దరఖాస్తులు ఇతర సమస్యల పరిష్కారం కోసం జిల్లా సివిల్ సప్లైస్ కార్యాలయంలో 99 51778716 నంబర్‌తో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొత్త బియ్యం కార్డులతో పాటు ఇతర రేషన్ సమస్యలు ఉంటే ఈ నెంబర్కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చున్నారు.

## సరస్వతి ఆలంకారంలో హంసవాహనంపై పెంచలస్వామి





**పెంచలకోన (రాపూరు), మే 10, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీన్ర సింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలలో బాగంగా శనివారం ఉదయం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు సరస్వతీ ఆలంకారంలో హంసవాహ నంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా ఉదయం 5 గంటలకు స్వామి వారికి పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు స్వామి వారికి సరస్వతి ఆలంకారం నిర్వహించి హంసవాహ నంపై వుంచి కోనలోని మాఢవీధు లలో హంసవాహన క్షేత్రోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవాయిద్యాలు, గిరిజన వాయి ద్యాల మద్య స్వామి వారిని గిరి ప్రదక్షిణ చేస్తూ క్షేత్రోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, గోనుపల్లి సర్పంచ్ గోతాటి నారాయణమ్మ, సేవా కమిటీ సభ్యులు రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హజరత్ నాయుడు, తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహ రావు,పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు తదితరులు వున్నారు.స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి,మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

## కండలేరులో 44.574 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే 10, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో శనివారం ఉదయం నాటికి జళాశయంలో 44.574 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 945 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 110 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1115 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## పారిశ్రామికాభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యం : మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు. స్థలం సమస్య తలెత్తకుండా ఒకే కాంప్లెక్స్‌లో క్లస్టర్‌లు, యూనిట్లు నెలకొల్పేందుకు ప్లొటెడ్ ఫ్యాక్టరీ షెడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు భగత్ సింగ్ కాలనీలో 12 కోట్లతో ప్రయోగాత్మకంగా నిర్మించనున్న ఎంఎస్‌ఎంఈ ప్లొటెడ్ ఫ్యాక్టరీ షెడ్‌కు శనివారం సాయంత్రం మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోనే 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసులు ఆనందానికి అవధుల్లేవన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని చెప్పారు. పేద మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయించారన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశించారని, రాష్ట్రంలోనే మొదటి సారిగా నెల్లరు సిటీలో ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి షెడ్‌లతో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పరిశ్రమల నెలకొల్పాలంటే ఎక్కువ స్థలం, ఫ్యాక్టరీకి అవసరమైన నీరు, విద్యుత్, ఇలా ఎన్నో రకాల సదుపాయాలు కల్పించాల్సి ఉంటుందన్నారు. భూమి దొరకకుంటే ఫ్యాక్టరీలు పెట్టేందుకు అవకాశం ఉండదని, భూమి కావాలంటే టౌన్‌లకు దూరంగా ఏదొక పల్లెటూరుకు దగ్గరగా వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు. ఒక ఫ్యాక్టరినో లేదా చిన్న కంపెనియో స్థాపించాలంటే పట్టణాల్లో ఎక్కడా స్థలం కనపడదని తెలిపారు. ఆ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు పట్టణాల్లో యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉద్యోగాలు చేసే వారికి కంపెనీలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు. అందులోంచి వచ్చిందే ఈ ప్లొటెడ్ ఫ్యాక్టరీ షెడ్‌ల ఏర్పాటని అన్నారు. ప్లొటెడ్ షెడ్‌కు రెండు, మూడు ఎకరాలు ఉంటే సరిపోతుందని అందులో మల్టీ స్టోర్ బిల్డింగ్ కడతారని తెలిపారు. వాటిని పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా డివైడ్ చేస్తారన్నారు. ఈ రోజు శంకుస్థాపన చేసుకున్నది కూడా అలాంటిదేనన్నారు. ఏపీఐఐసీ రెండెకరాల 40 సెంట్లు స్థలం కొనుగోలు చేసి ఈ షెడ్‌ను మొత్తం 12 కోట్లతో జీ ప్లస్ 2 విధానంలో ఇక్కడ మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ నిర్మిస్తారని చెప్పారు. ఈ బిల్డింగ్‌లో 26 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రౌండ్ ఫ్లోర్లో 14357 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 యూనిట్లు, ఫస్ట్ ఫ్లోర్లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణంలో 9 యూనిట్లు, సెకండ్ ఫ్లోర్‌లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10 యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా డివైడ్ చేస్తామని తెలిపారు. ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు, సిటీ రూరల్‌లో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. అనుకున్నది సాధించే పట్టుదల ఉన్న వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ఆలోచన చాలా మంచిదన్నారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎంఎస్‌ఎం ఈ పార్కు ఏర్పాటుకు మంత్రి నారాయణ కృషి చేస్తారన్నారు. భగత్ సింగ్ కాలనీకి గత ప్రభుత్వ సేవలు ద్రోహం చేస్తే కాలనీ వాసులకు శాశ్వత ఇంటి పట్టాలతో పాటు, నివాస ప్రాంతంలోనే ఎంఎస్‌ఎంఈ పార్కు పెట్టి ఉపాధి కల్పించాలని సంకల్పించి మాట నిలబెట్టుకున్న చేతల మంత్రిగా నారాయణ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ నందన్, ఆర్డీఓ అనూష, ఏపీఐఐసీ జీఎం ప్రసాద్, జోనల్ మేనేజర్ శివకుమార్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ షఫియాబేగం, క్లస్టర్ ఇన్‌ఛార్జి జహీర్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



## సి ఐ టి యూ ఆధ్వర్యంలో ఉద్యోగులు ,సిబ్బందిలకు ఆటలపోటీలు

- అధికసంఖ్యలో పాల్గొన్న మహిళల పోటీలను మేయర్ ప్రారంభించారు.
- వీరజవాన్ మురళి నాయక్ కు నివాళులర్పించిన మేయర్, ఉద్యోగులు , సిబ్బంది.





**నెల్లూరు కార్పొరేషన్,మే 10 ప్రభాతవార్త:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న పర్మినెంట్ ఉద్యోగులు , ఆప్కాస్ ఉద్యోగులకు ఆటలు, పాటల పోటీల కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా శనివారం సాయంత్రం స్థానిక ఏసీ నగర్ ఎలిమెంటరీ స్కూల్ ప్రాంగణం వద్ద నిర్వహించారు. ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్స్ లెమన్ స్పూన్ పాటలు డాన్స్ తదితర పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ పోటీలను నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ నిరంతరం శ్రమలో పని ఒత్తిడిలో కుటుంబ బాధలలో నిమగ్నమై పనిచేసే ఉద్యోగులు కార్మికులకు ఆటల పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషదాయకంగా ఉందని అన్నారు. ముందుగా వీర జవాన్ పి మురళి నాయక్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ సరిహద్దుల్లో శత్రువుల బారి నుండి ప్రజలను దేశాన్ని కాపాడేది వీర జవాన్లని అన్నారు. నెల్లూరు నగర ప్రజల ఆరోగ్యాన్ని వైరస్లతో యుద్ధం చేసి కాపాడే సైనికులు పారిశుధ్య కార్మికులని అన్నారు. ఉద్యోగుల,కార్మికుల సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఎల్లవేళలా వారికి అండగా పాలకవర్గం నిలుస్తుందని చెప్పారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ మాట్లాడుతూ కష్టించి పనిచేసే పారిశుధ్య మహిళలలో వున్న అద్భుతమైన ప్రతిభను పోటీల సందర్భంగా వెలికి తేయడం జరుగుతుందని అన్నారు. అందర్నీ ఐక్యంగా ఉంచడం ప్రతి ఒక్కరిలో సోదర భావం పెంపొందించడం లక్ష్యంగా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర గౌరవాధ్యక్షులు పి.సూర్యనారాయణ, ఐద్వానగర అధ్యక్ష కార్యదర్శులు కత్తి పద్మ,ఎన్. వి.సుబ్బమ్మ, సంపూర్ణమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎం అశోక్,మట్టిపాటి శ్రీనివాసులు, జి కామాక్షమ్మ,టి.భాగ్యమ్మ జి. కొండమ్మ,టి సలోమి, మనోజ్,తాళ్లూరి రమేష్, శివ,షఫీ, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు...

## 16 డివిజన్ చిల్డ్రన్ పార్క్ సమీపంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్కును ప్రారంభించిన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 10, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీల్లో వున్న అన్ని పార్కులను పూర్తిస్థాయి వసతులతో ఆధునీకరించి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు...

❖ శనివారం రాత్రి నెల్లూరు మూడో డివిజన్ సమీపంలోని సింహపురి కాలనీ వద్ద ఆధునికరించిన ఎన్టీఆర్ పార్కును, చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని ఎస్పీ బాలసుబ్రమణ్యం పార్కును మంత్రి ప్రారంభించారు. పార్కులో 8 లక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండోర్ జిమ్ మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి పార్కులో కలియతిరుగుతూ క్రీడాపరికాల వద్ద చిన్నారులతో ఆనందంగా గడిపారు. చిన్నారుల సంతోషాన్ని చూసి మురిసిపోయారు.

❖ ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఆధునికరించి ప్రారంభిస్తున్న ఒక్కొక్క పార్కులో పిల్లల కేరింతలు, ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతృప్తిగా ఉందని చెప్పారు. మరో పది రోజుల్లో మిగిలిన పార్కులను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. నగరంలోని 54 పాఠశాలల్లో కూడా ప్లే ఎక్విప్మెంట్, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం పార్కుల అభివృద్ధిని అటకెక్కించిందన్నారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కుల అభివృద్ధి పనులు మొదలుపెట్టినట్లు చెప్పారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పిల్లలకి ఆహ్లాదం కోసం పార్కులను ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రారంభించిన పార్కుల్లో పిల్లల కేరింతలు ,సంతోషాన్ని చూస్తే ఆనందంగా ఉందని మంత్రి నారాయణ చెప్పారు. త్వరలోనే నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఖాజానా ఖాళీ గా వుందని, ప్రజలందరూ కాస్త ఓపికతో ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ కోరారు. ఇప్పుడిప్పుడే ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు., రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన అన్ని హామీలను తప్పకుండా నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి పునరుద్ఘాటించారు.



❖ ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి , కార్పొరేషన్ కమిషనర్ నందన్ , డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి ,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,స్థానిక కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి ,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు .

## ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన నాయకులు : ప్రజల సమస్యలు తెలుసుక్ను ఎమ్మెల్యే

**సీతారామపురం మే 10 ప్రభాతవార్త** సీతారామపురం పర్యటనకు వచ్చిన ఉదయగిరి నియోజకర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి మండల పరిధిలోని ఎస్ఆర్ నగర్ గ్రామం వద్ద కూటమి నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి బైకు ర్యాలీతో సీతారామపురం మీదుగా బస్టాండ్ కూడలి వద్ద నుండి చిన్న నాగంపల్లి వరకు వందలాది మంది కార్యకర్తల నడుమ బైకు ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం సీతారామపురం మండలంలోని 7 గ్రామాలలో గ్రామా సభలు నిర్వహించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం గ్రామ కమీటిలను ఎంపిక చేసి నాయకులు,కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.



## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని బిజెపి ప్రత్యేక పూజలు



**కావలి, మే10 ప్రభాతవార్త** ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని, సైనికులకు మనోధైర్యం కల్పించాలని బిజెపి కావలి పట్టణశాఖ ఆధ్వర్యంలో ముసునూరులోని శ్రీప్రసన్న అభయ ఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడారు. పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని పూజలు నిర్వహించామన్నారు. భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించామన్నారు. పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం సాధించి ఉగ్రవాదుల నెత్తుటితో భరతమాతకు వీరతిలకం దిద్దడమే ఆపరేషన్ సిందూర్ అని తెలిపారు. యుద్ధంలో భారత సైన్యానికి, భూభాగానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకూడదని ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని స్వామివారిని ప్రార్థించడం జరిగిందన్నారు. దేశభద్రత, సైనికుల క్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మందకిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులు సుందరశెట్టిసుజి, ప్రధానకార్యదర్శి కూరాకుల సవీంద్ర, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షులు ముంగమూరు వెంకటరెడ్డి, వల్లెపు తిరుపతయ్య, కటకం మనోజ్‌కుమార్, మేదరమెట్ల మణిదీప్, దేవాండ్ల రాకేష్, నెల్లూరు సుభాష్, ఇన్నమూరి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ, ప్రాథమిక చికిత్సపై అవగాహన సదస్సు




**కావలి, మే10 ప్రభాతవార్త** ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా కావలి క్రిష్టియన్‌పేటలోని డాక్టర్ శ్రీధర్ మల్టీస్పెషాలిటీ వైద్యశాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. వివిధ ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు డాక్టర్ పామూరు శ్రీధర్ అధ్యక్షత వహించారు. విపత్తు నిర్వహణ శిక్షకులు బీద లక్ష్మానంద్ శిక్షణ ఇచ్చి మాట్లాడారు. వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారిని సురక్షితంగా, సకాలంలో దగ్గరలోని ఆసుపత్రికి తరలించడం ప్రాథమిక చికిత్స చేయడంపై అవగాహన కల్పించారు. ఎటువంటి వైద్యపరికరాలు లేకపోయినా అందుబాటులో ఉన్న కర్రలు, దుప్పట్లను స్ట్రెక్చర్‌గా ఉపయోగించడం, అవికూడా లేనప్పుడు చేతులతోనే ఎత్తుకుని సురక్షిత ప్రాంతానికి చేర్చడం ప్రదర్శనాపూర్వకంగా వివరించారు. గుండె, ఊపిరితిత్తులు ఆగిపోయినపుడు 4 నిముషాలలోపల సిపిఆర్ ప్రక్రియ ద్వారా మనిషిని బ్రతికంచవచ్చునన్నారు. ఈ ప్రక్రియను ఆసుపత్రుల సిబ్బందితోపాటు ఇంటికి కనీసం ఒకరు నేర్చుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూధన్‌రావు, పాలకమండలి సభ్యులు ఎస్‌కె.అబ్దుల్‌నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవుని విగ్రహ ప్రతిష్ఠలో అన్నప్రసాద వితరణ



**ఇందుకూరుపేట, మే 10, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభా భిషేకం సందర్భంగా నిడిముసలి గ్రామ సర్పంచ్ దువ్వూరు పావని మధుసూదన్‌రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. భక్తులు పాల్గొని అన్న ప్రసాదములు స్వీకరించారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలలో మాదిగలకు అధిక శాతం కేటాయించాలి

### - ఉండవల్లి శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన గోచిపాతల మోషే



**కందుకూరు, మే 10, ప్రభాతవార్త** వెనుకబడిన మాదిగలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలలో అధిక శాతం కేటాయింపులు చేయాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పేర్కొన్నారు. రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని తాడేపల్లిలోని మాదిగ కార్పొరేషన్ కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీదేవితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వనున్న సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధిక శాతం అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ సాధ్యమైనంత వరకు సబ్సిడీ రుణాలలో మాదిగలకు అధిక శాతం అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చైర్మన్‌ను కలిసిన వారిలో ఉలవపాడు మండల తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, ఆలూరి ఆనంద్, దివి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఐవీఆర్ఎస్ కాల్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**ఉదయగిరి, మే 10, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పారిశుధ్య కార్మికులకు ఐవీఆర్ఎస్ కాల్‌పై ప్రజలకు ఉదయగిరి ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎంపీడీఓ షేక్ కరిముల్లా అవగాహన కల్పించారు. ఉదయగిరి పట్టంలోని పలు ప్రాంతాల్లో తడి చెత్త, పొడి చెత్త సేకరిం చారు. మాట్లాడుతూ మండలంలో ఉదయగిరి, జి.అయ్యవారిపల్లి, గండిపాలెం, అప్పసముద్రం పంచాయతీలను మోడల్ ఐవీఆర్ఎస్ చేశామన్నారు. సేకరించిన తడి, పొడి చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేస్తామన్నారు.

## పాల్గాం జరిగిన దుశ్చర్యకు నిరసనగా తలపెట్టిన సింధూరం

### విజయవంతం కావాలని పూజలు



ఉదయగిరి, మే 10, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలోని పాల్గాం జరిగిన దుశ్చర్యకు తలపెట్టిన సింధూరం విజయవంతం కావాలని భారత సైనికులకు మనోధైర్యం కలగాలని ఆ పరమేశ్వరుడి కృపాకటాక్ష కలగాలని భారత ప్రధాని తలపెట్టిన ఉదయగిరి బీజేపీ నాయకులు, ఉదయగిరి శివాలయంలో పూజలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు.

## శ్రీసీతారామస్వామి వారి కళ్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఉలవపాడు, మే 10, ప్రభాతవార్త** పెద్దపుట్టపుపాలెం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో భక్తిశ్రద్దలతో ఘనంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ స్వాములు కళ్యాణం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి వేద పండితులు ఆశీర్వదించి, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారాముల ఆశీస్సు లతో నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనం దంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నానని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం నాకు సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి తన



వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఈ కార్యక్ర మానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామ స్తులు, పార్టీ నాయకులు మేళ తా ళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ మహోత్సవంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూముల రీ సర్వే పరిశీలన



**కోవూరు, మే 10 ప్రభాతవార్త** :కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సైతం భూముల రీ సర్వేకు సంబంధించి రైతుల నుంచి రీ సర్వే సమస్యలపై వినతిపత్రాలు తీసుకున్నారు. రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు , సర్వేయర్ రమేష్ గౌడ్, మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు కార్యాలయంలో ఉండి కోవూరు పంచాయతీకి సంబంధించిన రీ సర్వే విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సంబంధించి రైతుల ద్వారా లిఖితపూర్వకంగా అర్జీలు తీసుకుంటున్నారు. ఏమైనా తేలికపాటి సమస్యలు అయితే అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. కోవూరు పంచాయతీ పరిదిలో రీ సర్వేకు సంబంధించి రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే లిఖిత పూర్వక అర్జీలతో కార్యాలయంలో సమర్పించాలని ఈ సందర్భంగా రీ సర్వే డీటీ పేర్కొన్నారు.

## పోలీస్‌స్టేషన్ ఇంటర్ ప్రశ్నాపత్రాలు




కోవూరు, మే 10 ప్రభాతవార్త : కోవూరులోని టీఎన్‌సీ కళాశాలలో బుధవారం నుంచి జరగనున్న ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు శనివారం కోవూరు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. వీటిని పూర్తిగా పరిశీలించి ట్రంకు పెట్టెలో భద్ర పరిచేలా సంబంధిత పరీక్షల అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

## తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలో శనివారం కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ గ్రామస్తులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ప్రాంతానికి ఎవరైనా కొత్త వ్యక్తులు తచ్చాడుతున్నా వెంటనే సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు తగు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవి ధంగా దూర ప్రాంతాలకు, వేసవి విహారయాత్రలకు, వివాహాలకు బయల ప్రాంతాలకు వెళ్లేవారు ఎంహెచ్ఎల్ఎస్ యాప్‌ను డౌన్ చేసుకుని, పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇస్తే ఆయా ప్రాంతాల్లో గస్తీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వరాదన్నారు. ఒకవేళ ఏమైనా ప్రమాదాలు జరిగితే అందుకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ వేసవి సెలవుల్లో తమ బిడ్డలను పెన్నానది తదితర ప్రాంతాలకు ఈతకు వెళ్లే సమసయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ సతీష్, గ్రామస్తులు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపరాదు



**కోవూరు, మే 10 ప్రభాతవార్త** : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులు మందులు వాడకంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్‌తెలిపారు. కోవూరు సచివాలయం-5 పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వేసవి సమయంలో ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నారులు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** ప్రస్తుతం వేసవి కాలం కావడం ఎండ వేడిమి రోజురోజుకూ పెరుగుతుండడంతో ఉష్ణోగ్రతల వలన మనిషి ఆరోగ్యం దెబ్బతిని వడదెబ్బ తగిలే పరిస్థితి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం పాలు కావాల్సి వస్తుందని హోమియో వైద్యులు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం హోమియో వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండడం, దానిని తోడు విశ్రాంతి లేకుండా పనులు చేయడం, తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన అనేక సమస్యలు వస్తాయన్నారు. ముఖ్యంగా ఈ వేసవిలో వడదెబ్బ, తలనొప్పి, నీరసం, డయేరియా వంటివి ఎక్కువగా సోకే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ తగిలిన రోగికి కళ్లు తిరగడం, విరేచనాలు వంటి రోగాలు వస్తాయన్నారు. ఈ సమయంలో విశ్రాంతి అవసరమన్నారు. ముఖ్యంగా ఈ సమయంలో చల్లని పలుచని వస్త్రాలతో శరీరమంతా కప్పి ఉంచాలన్నారు. ద్రవ పదార్థాలను ఎక్కువగా రోగికి అందించాలన్నారు. ఈ వేసవిని దృష్టిలో పెట్టుకుని పనులన్నీ ఎండ తీవ్రత తక్కువగా ఉన్న సమయంలోనే పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ సమయంలో పలుచని కాటన్ దుస్తులు ధరించి, నల్లని దుస్తులుకాని, నల్లని గొడుగులు కానీ ఈ వేసవిలో వాడరాదన్నారు. అవసరమైతే టోపీలను ధరించి బయటకు వెళ్లాలన్నారు. ద్రవ పదార్థాలను ఎక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఎండ దెబ్బ తగిలిన రోగికి హోమియోలో మంచి మందులు ఉన్నాయన్నారు. నేట్రమూర్ గ్లోనైన్ బెల్డోనా వంటి మందులను క్రమం తప్పకుండా తీసుకుంటే వడదెబ్బ తగ్గేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఇనమడుగులో ఉన్న హోమియో వైద్యశాలలో మంచి మందులు ఉన్నాయని, వీటిని రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సింహ వాహనంలో శ్రీ కోదండరామ స్వామి వారు



కోవూరు, మే 10 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండ రామ స్వామి దేవస్థానంలోస్థానిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు సింహ వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారు సింహ వాహనంలో కోవూరు పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సింహ వాహన సేవకు ఉభయకర్తలుగా బుద్ది భీమేశ్వరరావు, సుధా దంపతులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణం



కోవూరు, మే 10 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లోవెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శ్రీ రామభక్త బృందం వారిచే విష్ణు సహస్ర నామ పారాయణ కార్యక్రమం ని రాటంకంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రధాన అర్చకులు శ్రీకాం తాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## ఉలవపాడులో తల్లికి వందనం కార్యక్రమం



**ఉలవపాడు ,మే 10, ప్రభాతవార్త** మండలంలోని చిన్నపుట్టపుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లికి వందనం కార్యక్రమం సూపర్‌వైజర్ ఏ.విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగింది. మాట్లాడుతూ అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పిల్లలను ఆహ్వానించి సెంటరులో జరిగే యాక్టివిటీస్ గురించి వివరించడం జరిగింది. పిల్లలచే తల్లుల యొక్క పాదాలను కడిగించి పూలతో పూజించి పాదాభివందనం చేయించడం, పిల్లలు తల్లులను గౌరవించే విధంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు మాలకొండలోని లక్ష్మీనరసింహస్వామి

### 17న స్వామివారి జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం





**వలేటివారిపాలెం మే 11, ప్రభాతవార్త** వలేటివారిపాలెం మండలంలోని శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహం స్వామి జయంతి ఉత్సవాన్ని ఈ నెల 17వ తేదీన ఘనంగా నిర్వహించనున్నారు. నరనారాయుణుల్లో ఒకరైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి లక్ష్మీఅమ్మవారితో సతీసమేతంగా మహిమాన్వితుడై కొలువు తీరియున్నారు. వారంలో ఒక్క శనివారం మాత్రమే భక్తుల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. మిగిలిన ఆరు రోజులు దేవతలు మునులు కొరకు కేటాయించినట్లు స్థల పురాణం చెపుతుంది. 'ప్రతి ఏడాది వైశాఖశుద్ధ చతుర్దశి నాడు స్వామివారి జయంతి". అయితే సమీపంలోని శనివారం జయంతోత్సావాన్ని నిర్వహించడం ఆనవాయితీ. స్వామివారి జయంతి రోజు చిత్తశుద్దితో పూజిస్తే తమ తమ కోరికలు ఖచ్చితంగా తీరతాయన్న నమ్మకం భక్తుల్లో అధికంగా ఉంటుంది. ఇందులో బాగంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆలయ కమీషనర్ సాగరబాబు భక్తులకు సూచిస్తున్నారు.

**మాలకొండలో స్వామివారు ఎలా వెలిశారంటే...** ఒకానోక సందర్భంలో లోకమాత శ్రీలక్షీదేవి శ్రీమన్నారాయణస్వామివారితో ఇలా అన్నారట....స్వామీ భూలోకంలో జనులకు దివ్యక్షేత్రం అందుబాటులో లేక, మోక్షమార్గం తెలియక జననమరణ సంసారంలో గిర్రున తిరుగుతూ బాధలు పడుతున్నారని, కలియుగంలో దైవనామోచ్ఛరణ చేస్తేనే సర్వపాపములు పటాపంచలై ముక్తిమార్గం సులభతరమవుతుందని, అందుకు అవసరమైన దివ్యక్షేత్రాన్ని ప్రసాదించమని కోరినట్లు స్థలపురాణం చెపుతుంది. అమ్మవారి కోరిక మేరకు దివ్యక్షేత్రం ఏర్పాటుకు స్వామివారు అంగీకరించారట. తన ఇష్టసఖియైన 'వనమాల'ను భూలోకంలో సుందరమైన పర్వతంగా రూపుదాల్చమని ఆజ్ఞాపించారట. దీంతో వనమాల మాలకొండ ప్రాంతంలో 'మాల్యాద్రి'గా ప్రకృతి సౌందర్యంగా రమణీయతతో రూపాంతరం చెందిందట. తదుపరి స్వామివారు అమ్మవారితో కలిసి నరసింహస్వామిగా రూపాంతరం చెంది ఒకచేత సుదర్శన చక్రం, మరొకచేత శంఖం, ఇంకొక చేయిచుట్టి శ్రీమహాలక్ష్మీని తొడపై కూర్చొండ బెట్టుకొని, భక్తజనులుకు అభయమిస్తూ మాలకొండలో వేంచేసినట్లు స్థలపురాణం చెపుతుంది.

**మాలకొండ ప్రత్యేకతలు: మహిమాన్వితుడు మాలకొండస్వామి:** శ్రీ మాల్యాద్రిలక్ష్మీనరసింహాస్వామి మహిమాన్వితుడుగా ప్రతీక. స్వామివారిని మనోనిష్ఠతో పూజిస్తే తమ తమ కోరికలు నెరవేరతాయన్న నమ్మకం భక్తుల్లో అధికంగా ఉంది. అదీ స్వామవారి జయంతినాడు పూజిస్తే ఫలితం అమోఘంగా పలువురు చెపుతుంటారు. ఇందులో బాగంగానే తరతరాలుగా భూపతులెందరో స్వామివారిని సేవించినట్లు స్థలపురాణం చెపుతుంది. విజయనగరప్రభువగు అచ్యుతరాయలు, రెడ్డిరాజులు, చుండి సంస్థానాధీశులు, స్వామివారిని పూజించి పునీతులైనట్లు సమాచారం. అదేవిధంగా కేంద్రరాష్ట్రమంత్రులు, న్యాయమూర్తులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజకీయ, సినీరంగ ప్రముఖులు తరచూ స్వామివారిని తరచూ పూజించడం గమనార్హం. మాలకొండలో ప్రకృతి సౌందర్యంకు కొదువలేదు. పెద్దపెద్ద బండలు. ఆ బండలపై నిత్యం పచ్చని చెట్లు. చిన్న ఆదారంతో నిలిచిన గొడుగు బండ ప్రత్యేకత చూస్తే గానీ తీరదు. అమ్మవారి ఆలయమార్గంలో పెద్ద బండ రెండుగా చీలిన మెట్లదారి. ఎంతటి లావుపాటి వారికైనా ఈ దారిన గల మెట్లు ఎక్కిపోవడానికి అనువుగా ఉంది. ఆలయ ప్రాంగణంలో ఒకప్పటి గుహల. లోయల ఆనవాళ్లు. ఒకటేమిటి లెక్కలేనన్ని వింతలు. విశేషాలు.

**లక్ష్మక్కపేట ప్రత్యేకత:** మాలకొండలో కొండశిఖరంపైగల లక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని లక్ష్మక్కపేటగా పిలుస్తారు. ఇక్కడకు వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయాన్ని తప్పనిసరిగా సందర్శిస్తారు. ఈ ఆలయంకు ఓ చరిత్ర ఉంది. నరసింహాస్వామి లక్ష్మీదేవితో మాలకొండలో పర్యటించే ఒకానొక సమయంలో స్వామివారు వేటకు వెళ్లారట. అక్కడ ఓ చెంచువనితను వరించినట్లు పురాణం చెప్తుంది. ఈ విషయం గమనించిన అమ్మవారు కోపోద్రిక్తులై అలకపూని కొండపైకి వెళ్తుండగా పెద్ద బండ రెండుగా బండ చీలి దారి ఇచ్చిందట. ఈ దారినే అమ్మవారు కొండ శిఖరముపైకి వెళ్లిందట. నేటికీ ఈ దారినే భక్తులు అమ్మవారి ఆలయంకు వెళ్తుంటారు. ఎంతటి స్థూలకాయులైన ఈ దారిన సునాయసంగా నడవడం ఇక్కడి ప్రత్యేకత.

**శనివారమే పూజలు ...ఎందుకంటే:** ఎక్కడా ఏ దేవాలయంలో లేనివిధంగా మాలకొండలో శనివారం ఒక్క రోజే భక్తుల దర్శనానికి అవకాశం ఉంది. మిగిలిన ఆరు రోజులు స్వామివారి తలుపులు మూసి వేసి ఉంటాయి. ఈ సమయంలో కొండపైన నిర్మానుష్యం. అటవీప్రదేశం కావడంతో జంతువులు నడయాడతుంటాయి. మునీశ్వరులు, దేవతలు పూజచేస్తుంటారని ప్రతీక. అగస్తమహాముని మాలకొండలో తపస్సు చేస్తూ ఈ మేరకు స్వామివారికి విజ్ఞప్తిచేసినట్లు పెద్దలు చెపుతారు. మునివర్యుల కోరిక మేరకు స్వామివారు ప్రతి శనివారం మానవ పూజకు కేటాయించినట్లు ప్రతీక.

**వేలాదిమందికి ఉచిత అన్నదానం:** ప్రతి శనివారం మాలకొండలో వేలాదిమంది భక్తులకు శుచిశుభ్రత, నాణ్యతాప్రమాణాలతో కూడిన టేబుల్ భోజనం ఏర్పాటుచేశారు. నిర్వహణకు సేవకులకు అవకాశం కల్పించారు. దీంతో పరిసర ప్రాంతాలలోని పలువురు సేవకులు అన్నప్రసాదాలను వడ్డిస్తుండడం గమనార్హం. ప్రతివారం సుమారు 6వేలమందికి పైగా అన్నప్రసాదాలు స్వీకరించి వెళ్తుంటారు.



**జయంతికి ప్రత్యేక ఏర్పాట్లు..!** ఈ నెల 16,17 తేదీలలో స్వామివారి జయంతి ఉత్సవాన్ని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీస్సులతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమీషనర్ కె.వి సాగర్‌బాబు తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లును చేపట్టినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన భక్తులకు సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జయంతి రోజున స్వామివారిని చిత్తశుద్దితో పూజిస్తే సత్ఫలితాలుంటాయని ఆయన తెలిపారు. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలన్నారు. ఈ నేపద్యంలో జయంతి రోజు సుమారు 40వేల మందిదాకా భక్తులు మాలకొండకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తుల అవసరం మేరకు దర్శన ఏర్పాట్లును విస్తరించారు. త్వరితగతిన దర్శనం చేయించెందుకు అన్నిరకాల చర్యలు తీసుకున్నారు. తలనీలాల మండపం, స్నానాల ఘట్టం, అన్నదాన మండపం, దర్శనక్యూ తదితర ప్రాంతాలల్లో సత్వరమే సేవలు అందించెందుకు ప్రత్యక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమీషనర్ సాగరబాబు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఎండతగలకుండా ఏర్పాట్లుచేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారం మేరకు 7 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటలను జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన శనివారం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, తెదేపా క్లస్టర్ ఇన్‌చార్జీ కాకుమాని హర్ష తదితరులు ఉన్నారు.

## వేదయపాలెం సిఐగా శ్రీనివాసరావు



**నెల్లూరు క్రైమ్, మే 10 ప్రభాతవార్త :** వేదాయపాలెం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కె. శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్‌ను, నగర డిఎస్పి సింధు ప్రియను మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీనివాసరావు గతంలో టీపిగూడూరు, బుచ్చిరెడ్డిపాలెం, బాలాజీనగర్ ఎస్ఐగా, కావలి, పామూరు ప్రాంతాల్లో సిఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## కృష్ణారెడ్డిపల్లెలో సీతారామ ఉత్సవాలు ప్రారంభం



**ఉదయగిరి, మే 10, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శనివారం సీతారాముల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు గణపతి పూజ కలశ స్థాపన అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం కళ్యాణోత్సవం జరుగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కనుల పండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## ఎంబేటి కుటుంబాన్ని పరామర్శించిన సీపీఎం నాయకులు



**తోటపల్లిగూడూరు, మే 10, ప్రభా త వార్త** తోటపల్లిగూడూరు మండలం పేదూరు గ్రామం కొలిదిబ్బ గిరిజన సంఘంలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఏంబేటి రవి సుమతి కుటుంబం కొలి దెబ్బ గిరిజన సంఘంలో నాలుగు పాడి గేదెలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. వాళ్ళు ఇటీవల వరి కోతలు అనంతరం 10 ఎకరాల గడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్ పెట్టి మోపులు కట్టించి కూలీలను పెట్టి గడ్డి వాముగా నిర్మించుకొని పశువులకి వేసి జీవనం సాగిస్తున్నారు. అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగి గడ్డి వామి కాలిబూడిదయింది. గ్రామస్తులంతా వచ్చి గడ్డివామిని ఇళ్ల పక్కకి మంటలు వ్యాపించకుండా నీటితో ఆర్పి జాగ్రత్తలు తీసుకోబట్టి పెద్ద ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో సుమారు రూ.50వేలు నష్టం వాటిల్లిందని రవి సుమతి దంపతులు తెలియజేశారు. వారికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మారుబోయిన రాజ, మోచర్ల రాదయ్య, శేఖర్ తదితరులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## రాజుపాలెంలో కిషోరి వికాస అవగాహన : సూపర్వైజర్



**విడవలూరు, మే 10, ప్రభాతవార్త** మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో కిషోర్ వికాస, తల్లికి వందనం కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు అరికట్టాలి, 18 సంవత్సరాలు వరకు బాలికలు వివాహాలకు దూరంగా ఉండాలని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి తద్వారా ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. రాజమ్మ, సుదర్శని, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం



**వింజమూరు, మే 10, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత గృహ మల్లేశ్వర శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ధ్వజారోహణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. చేజర్ల చలమారెడ్డి మాధవి దంపతులు ఉభయ కర్తలుగా కార్యక్రమాన్ని జరిపించారు. తిరుమల తిరుపతి వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు పరంకుశం సత్యనారాయణ చార్యుల ఆధ్వర్యంలో ముందుగా ధ్వజస్తంభాన్ని శుద్ధి చేశారు. ధ్వజస్తంభాన్ని అలంకరించి గరుడ చిత్రాన్ని సమాయత్తం చేశారు. అంటే స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానించేందుకు గరుత్మంతుని పంపుతున్నట్లుగా ఆ గరుడని జెండాను ధ్వస్తంభం పైకి పంపారు, అంటే దేవతలు అందరికి ఆహ్వానం అందించి ఆయన స్వామివారి కార్యక్రమాలకు హాజరవుతారని నమ్మకం ధ్వజారోహణ సమయంలో గరుత్మంతునికి ఏర్పాటు చేసే గరుడ ముద్దలను నైవేద్యంగా సమర్పించి ఆ నైవేద్యాన్ని సంతానం లేని మహిళలకు ప్రసాదంగా పంచిపెడతారు. ఆ ప్రసాదాన్ని స్వీకరించిన మహిళలు సంతానవంతులై స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని భక్తుల విశ్వాసం ఈ బ్రహ్మోత్సవాలు జరిగే కాలమంతా ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా జరిగేందుకు దేవతలందరూ బ్రహ్మోత్సవాలను పరిశీలిస్తుంటారని నమ్మకం భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో కనులారా దర్శించి సంతానం లేని మహిళలు గరుడ ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, గిరిజమ్మ దంపతులు ఉభయకర్తలుగా శేష వాహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త లెక్కల చిన్న కొండారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండల చైర్మన్ చినకొండ రెడ్డి మాట్లాడుతూ ఈ నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారు మహిమాన్వితమైన స్వరూపమన్నారు. కష్టాలలో ఉన్న వారు స్వామివారిని దర్శించి తమ కష్టాలను చెప్పుకున్నట్లయితే తప్పక నెరవేరుస్తారని ఆయన తెలిపారు. కష్టాలు తీరిన భక్తులు స్వామివారి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఆలయ బ్రహ్మోత్సవాల సమయానికి తిరిగి పాలకమండలి చైర్మన్‌గా రావడం ఆ లక్ష్మీ నరసింహస్వామి కరుణాకటాక్షాలేనని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చొరువతో టూరిజం శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

**దాతలు సహకరించాలి:** ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న గదుల నిర్మాణానికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ విధంగా దాతలు ముందుకు వచ్చి గదుల నిర్మాణం జరిపినట్లయితే భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు.

**దేవాదాయ శాఖ మంత్రి, ఎమ్మెల్యే 14న రాక:** స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 14న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ క్షేత్రానికి రానున్నారని ఆయన తెలిపారు. వారి రాక కోసం భక్తులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కార్యక్రమాలను కనులారా దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులు కావాలని ఆయన కోరారు.

## స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ



**వింజమూరు, మే 10, ప్రభాత వార్త** సృష్టిలో స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మేనని ఐసిడీఎస్ సీడీపీఓ పద్మజాకుమారి తెలిపారు. శనివారం మండలంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ పలు అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి మాట్లాడుతూ మంచి సమాజాన్ని నెలకొల్పేందుకు తల్లి తన బిడ్డలను సరైన దారిలో నడిపిస్తూ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు తన జీవితాన్ని త్యాగం చేసేది అమ్మేనని అన్నారు. బిడ్డకు కష్టం వచ్చినా నష్టం వచ్చిన తల్లడిల్లి పోయేది తల్లి అలాంటి తల్లి ప్రేమ అమర ప్రేమగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షేక్ షకీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూర్‌బాష విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**కావలిరూరల్, మే10 ప్రభాతవార్త** నూర్‌బాష (దూదేకుల) కావలి మం డల కార్యవర్గ సమావేశం జిల్లా అద్య క్షులు షేక్.సలీమ్ అద్యక్షతన శని వారం పట్టణం నందు జరిగింది. ఈ సమావేశంనందు నూర్‌బాష విద్యా ర్థిని, విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సా హక బహుమతులకు సంబంధించిన పోస్ట ర్‌ను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా అద్యక్షులు షేక్.సలీమ్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 2024-25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనపర్చిన నూర్‌బాష విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ సహకారంతో బిఎంఆర్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. కావలి పట్టణ, కావలి మండల, కావలి డివిజన్ పరిధిలో పదవ తరగతిలో 500ల మార్కులు, ఇంటర్మీడియట్ నందు 900ల మార్కులకు పైచిలుకు విద్యార్థిని, విద్యార్థులు వారి మార్కుల లిస్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు వివరాలను కావలి మండలంకు సంబంధించి కావలి మండల అద్యక్షులు షేక్.ఖలీల్‌కు ఈ నెల 30వ తేదీలోపు అందచేయాలని తెలియచేశారు. వచ్చిన అప్లికేషన్లను పరిశీలించి తదుపరి ప్రతిభ ప్రోత్సాహక బహుమతుల తేదీని అందరికి తెలియచేస్తామని తెలిపారు. ఈ బహుమతుల ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగారాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్, ప్రజాప్రతినిధులు, రాష్ట్రనాయకులు, ప్రభుత్వ అధికారులు హాజరు అవుతారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాష జిల్లా ప్రధానకార్యదర్శి షేక్.మీరాసాహెబ్, జిల్లా యూత్ నాయకులు షరీఫ్, కావలి మండల అద్యక్షులు షేక్.ఖలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరి షేక్.చాన్‌బాష, మీడియా ప్రతినిధి షేక్.షానవాజ్, నూర్‌బాష నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు షేక్.గౌస్‌బాష, షేక్.బాదుల్లా, షేక్.కాలేమస్తాన్, షేక్.కరిముల్లా, టిడిపి నాయకులు షేక్.హజరత్‌లు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లులను ప్రేమించాలి



**కావలిరూరల్, మే10 ప్రభాతవార్త** సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించి, ఆదరించాలని సామాజికవేత్త ఎం.మాలకొండారెడ్డి తెలియచేశారు. కావలి పట్టణం జనతాపేట అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా వృద్ధాప్యంలో వారిని గౌరవంగా పోషించాలని కోరారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారికి రక్షణగా లోక్‌అదాలత్ సహాయసహకారాలు అందిస్తుందనితెలియచేశారు. అనంతరం జన్మనిచ్చిన తల్లులను అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులచేత పాదపూజ నిర్వహించి గౌరవించడం జరిగింది. తల్లులు చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. అంగన్‌వాడీ కార్యకర్తలు కె.స్వర్ణ, కె.సునీత, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞానవేదిక కార్యకర్తలకు సైన్సు అవగాహన శిక్షణ తరగతులు



**కావలిరూరల్, మే10 ప్రభాతవార్త** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా జనవిజ్ఞానవేదిక కమిటి ఆధ్వర్యంలో కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటినందు శనివారం జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ఎన్‌పిసి ఉదయ్‌భాస్కర్ అధ్యక్షతన జనవిజ్ఞానవేదిక కార్యకర్తలకు సైన్సు అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ చేతులమీదుగా కావలి రూరల్ మండలంలో 2024-25 విద్యాసంవత్సరంకు సంబంధించి పదవతరగతి పరీక్షాఫలితాల్లో సర్వాయపాలెం జిల్లా ఉన్నతపాఠశాల విద్యార్థిని ఐ.జ్యోత్స్నకు 592/600లు మార్కులు సాధించిన సందర్భంగా నగదు బహుమతి ఇచ్చి సత్కరించి భవిష్యత్తులో ఇదే విధంగా కష్టపడి చదివి ఉన్నతస్థాయిలో నిలవాలని అభినందించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో డాక్టర్ కాలేషాబాష, శాస్త్రీయ దృక్పధం సవాళ్ళు, ఎంవి.చలపతి జీవపరిణామం, డాక్టర్ సుధాకర్‌రెడ్డి వాతవారణ మార్పులు, వడగాల్పుల తీవ్రత, ఎన్.శంకరయ్య ప్రజాసైన్సు ఉద్యమనిర్మాణం, తదితర విషయాలమీద అవగాహన కల్పిస్తూ వివిధ ఆడియో, వీడియో డెమోక్లిప్స్‌తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధానకార్యదర్శి కె.కృష్ణారెడ్డి, మాజీ ప్రధానకార్యదర్శి మాదాల రాము, రాష్ట్ర నాయకులు ఎన్.శంకరయ్య, ఎ.విజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి పి.జానకిరామ్, వి.మాధవ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, జిల్లా నాయకులు ఆకుల రమణయ్య, లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, యూటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి సభ్యురాలు బి.శ్రీదేవి, సీనియర్ యూటిఎఫ్ నాయకులు సంపత్‌కుమారి, కావలి పట్టణ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హరనాథ్, ట్రెజరర్ టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు శారద, ఖాదర్‌బాష, హరినారపరెడ్డి, జాయింట్ సెక్రటరీలు గాదిరెడ్డి మురళి కృష్ణ, అమిరిశెట్టి హజరత్తయ్య, సభ్యులు కె.జాన్, జమున, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇత్తడి అంజలికి కాకర్ల చారిటబుల్ ట్రస్టు వారి పెళ్లి కానుక



**ఉదయగిరి, మే 10, ప్రభాతవార్త** మండలం నేలటూరు గ్రామానికి చెందిన ఇత్తడి తిరుపతిరావు సుజాత దంపతుల ప్రధమ పుత్రిక ఇత్తడి అంజలి వివాహ 11వ తేదీ ఆదివారం జరగనుంది. వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని పేద కుటుంబానికి చెందిన నవవధువు అంజలికి కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ట్రస్టు అధినేత ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రూ.10వేలు పెళ్లి కానుకను నేలటూరు గ్రామంలో గ్రామస్తులు, నాయకుల సమక్షంలో శనివారం అందజేశారు. అనంతరం ఆశీర్వాదాలు అందించారు. పేదవారికి ఉడతా భక్తిగా సహాయం అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## నూతన వాటర్ ప్లాంట్‌కి శంకుస్థాపన కార్యక్రమం



**ఉదయగిరి, మే 10, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని అప్ప సముద్రం గ్రామ పంచాయతీలోని మసీదుపల్లి గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్‌కి శంకుస్థాపన చేసిన సర్పంచ్ చేజర్ల నాగరత్నమ్మ, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగన్నాథం, పంచాయతీకార్యదర్శి ఆథోని శ్రీను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉప్పుటూరి వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.12.7లక్షలు

**వలేటివారిపాలెం మే 11, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారంపలువురు భక్తులు దర్శించుకున్నారు. తద్వారా స్వామి వారికి రూ.12,73 ,205ల మేర ఆదాయం స మకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.భక్తులసందర్శనతో స్వామి వా రికి అష్టోత్తర పూజల వలనరూ. 8,800లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,400లు, వివాహాల నిర్వహణవలన రూ. 5,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.72,775లు,వాహనపూజల వలన రూ.3,800లు, ప్రత్యేక దర్శనం రూ.4,78,000లు,స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.300లు,రూముల అద్దెలు రూ.34,330లు,కవర్లు అమ్మకం వలన రూ.9,400లు,అన్నదానం నిమిత్తం రూ.2,85,930 లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,51,270లు విరాళాలు 1,04,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ అధికారి సాగర్‌బాబు పేర్కొన్నారు.

## బోయిలపాడులో మేలుజాతి లేగదూడల ప్రదర్శన



**జలదంకి,మే10,ప్రభాతవార్త:** మండలం బోయి లపాడులో శనివారం మేలుజాతి లేగదూడల ప్రదర్శన నిర్వహించారు.రాష్ట్రీయ గోగుల్ మిష న్,పశుసంవర్ధకశాఖ సంయుక్తంగ ఈకార్యక్రమం నిర్వహించారు.మొత్తం 46 లేగదూడలు ప్రద ర్శనలో పాల్గొనగ మొదటి బహుమతి కోట వెంకటేశ్వరరెడ్డి దూడ గెలుచకుంది.రెండవ బహుమతి గునపాటి మల్లికార్జునరెడ్డి దూడ గెలుచుకుంది.మూడవబహుమతికి గునపాటి ప్రభాకర్‌రెడ్డి దూడ ఎంపికైంది.బహుమతులను దూడల యజమానులకు అందజేశారు.ఈసందర్భంగ జిల్లా పశుగణాభివృద్దిసంస్థ ఎగ్జిక్యూటివ్ అదికారి శ్రీనివాసరావు మాట్లాడుతు దూడలు పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలన్నా రు.ఏడునుంచి పదిరోజులకు నట్టల నివారణ ముందు వేయించాలని తెలిపారు.అలాగే గేదెలకు లింగ నిర్ధా రణ వీర్యం చేయించాలని సూసించారు.డాక్టర్ రసూల్ సాహెబ్ మాట్లాడుతు దూడలకు మంచి పోషణనిచ్చి పెంచినట్లయితే నేటి లేగదూడలే రేపటి పాడిపశువులుగ ఎదుగుతాయని వివరించారు.న్యాయ నిర్ణేతలుగ కావలిప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వైవి కామేశ్వరరావు వ్యవహరిం చారు.బ్రాహ్మ ణక్రాక ఇన్‌చార్జ్ పశువైద్యాదికారి షబ్నమ్ ఆధ్వర్యంలో జరిగిన ఈప్రదర్శనలో కొండాపురం పశువైద్యాదికారి ఆలి,జెవిఒ సామ్రాజ్యం,విఎకవిత,ఎహె చ్‌ఎలు,గో పాలమిత్ర లు,స హాయసిబ్బంది,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతసుఖీభవ పథకానికి రైతుసోదరులు దరకాస్తు చేసుకోండి

**కలిగిరి,మే10, ప్రభాతవార్త;** రైతు సోదరులకోసం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్న అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన ప్రతి రైతుసోదరులు దరకాస్తులు చేసుకోవాలని కలిగిరి మండల వ్యవసాయాధిశాఖ అధికారి కె.సురేష్‌బాబు ఒప్రకటనలో తెలిపారు.శనివారం ఏఓ మాట్లాడుతూ 2025,,2026 సంవత్సరానికి సంభందించి ప్రభుత్వం రైతులకు కొన్ని మార్గ దర్శకాలు తెలిపిందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు సంవత్సరానికిరాష్ట్ర ప్రభుత్వం రు.14000లరూపాయలు, కేంద్ర ప్రభుత్వం రు. 6000ల రూపాయలు రైతులకు సాగు కర్చులకు గాను అందజేయబడుతుందన్నారు. దనికి సంబం దించిన డేటా వెరిఫికేషన్ దగ్గరలోని రైతుసేవాకేంద్రములో20,5,25వరకు ఆన్‌లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.కలిగిరి మండలంలోని 15612మంది రైతులు ఈ పథకము నందు పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.వీరందరూ నిర్ణీత గడువలోగా రైతు సేవాకేంద్రములో తమ భూముల వివరాలు పాస్‌పుస్తకం, ఆదార్ జెరాక్స్‌లతో రైతు సేవాకేంద్రములో సమాయకులను కలసి తమ వివరాలను తెలుపుకొనవలెనని మండల వ్యవసాయాధికారి తెలి పారు.అదేవిదంగా ఈ పథకములో లబ్ది పొందేందు 11అంకెల యూనిక్ నంబర్‌ని నమోదు చేయించుకోవాలన్నారు.

## ప్రజల్ని నమ్మించి మోసం చేశారు

### - కూటమి ప్రభుత్వం పై వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సునంద ఫైర్




**నెల్లూరు రూరల్, మే 10, ప్రభాతవార్త** మహిళలను మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని వైసిపి జిల్లా మహిళా అధ్యక్షు రాలు సునంద ఫైర్ అయ్యారు. మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను చంద్రబాబు వెంటనే అమలు చేయాలని లక్ష్మి, సునంద డిమాండ్ బీసీ మహిళలను అడ్డం పెట్టి భారీ దోపిడీ ఏ పథకం చూసినా అవినీతి మయం కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో రూ. 154 కోట్లకు స్కెచ్ ఐటీ, ఏఐ టెక్నాలజీ పేరు చెప్పి కుట్టుమిషన్లు పంచాడు. ఆ మిషన్లు ఇచ్చే పేరుతో కోట్లు కొల్లగొడుతున్నారు. టెండర్ల దశ నుంచి శిక్షణ వరకు ప్రతిదీ అవినీతే జేబులు నింపుకునే స్కీం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ స్కీం రచించినా దానివెనుక స్కాం తప్పకుండా ఉంటుంది. దానికి చరిత్రలో ఎన్నోవందల ఉదాహరణలున్నాయి. అలాంటిదే కొత్తగా మరో స్కాం బయటకొచ్చింది. బలహీనవర్గాల మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని చెప్పుకుంటూ కూటమి ప్రభుత్వం భారీ అవినీతికి తెరదీసింది. చంద్రబాబు మాటలకు చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. పేదల పేరుతో సంపద కొల్లగొట్టడంలో చంద్రబాబు సిద్ధహస్తుడు. పేదలకు లబ్ధి చేకూర్చినట్టు పైకి చెప్పుకుంటూ ఆయన ఆయన మనుషులు లాభపడతారు. చంద్రబాబు ఐటీ తెచ్చానని చెప్పుకుంటారు. ఏఐ టెక్నాలజీ గురించి మాట్లాడతారు. డ్రోన్లు వాడాలంటాడు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలంటాడు. చివరికి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాడు. కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా వారిని ఏ విధంగా ఐటీ ఉద్యోగులను చేస్తాడో అర్థంకాని పెద్ద శేష ప్రశ్న. కుట్టుమిషన్ల పంపిణీ పేరుతో తన అనుచరుల జేబులు మాత్రం బాగానే నింపుతున్నారు. ఒక్కో లబ్ధిదారు పేరుతో రూ. 16 వేలు దోపిడీ రూ. 221 కోట్లతో కూటమి ప్రభుత్వం కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టింది. 1,02,832 మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందించే పేరుతో చేపట్టిన స్కీమ్‌లోదాదాపు రూ.154 కోట్లకు పైగా దండుకోవడానికి సిద్ధమైంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పిన చంద్రబాబు, ఆ పనులు ప్రారంభించకుండా దోపిడీకి మాత్రం డోర్లు బార్లా తెరిచారు. 1,02,832 మంది మహిళలకు శిక్షణ కోసం మొత్తం రూ. 221.08 కోట్లు కేటాయించారు. ఇందులో కుట్టుమిషన్‌కి రూ. 4300, ఒక్కో మహిళకు శిక్షణ కోసం రూ. 3 వేలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ఈ విధంగా మొత్తం అయ్యే ఖర్చు రూ. 75.06 కోట్లే మిగిలిన రూ. 154 కోట్లకు మాత్రం లెక్కలే లేవు. ఒక్కో లబ్ధిదారు పేరు మీద దాదాపు రూ. 16 వేల వరకు దోపిడీకి పాల్పడుతున్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. మిగిలిన 9 కంపెనీల్లో ఆరు సంస్థల టెండర్లను తెరవకముందే తమదైన శైలిలో పక్కకు తప్పించేశారు. అంటే మొత్తం 65 కంపెనీల్లో 62 ను తొలగించేశారు. ఇది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందే. చంద్రబాబు ప్రభుత్వం తమవారికి శిక్షణ కాంట్రాక్టు అప్పగించడానికి ఇన్ని అడ్డంకులు పెట్టినా తట్టుకుని, శ్రీ టెక్నాలజీ తక్కువ మొత్తానికి కోట్ చేసి ఎల్1గా నిలిచింది. కానీ, దానిని బెదిరించి 5 శాతం పని మాత్రమే అప్పగించారు. ఎల్2, ఎల్3గా నిలిచిన సంస్థలకు మాత్రం 95 శాతం పని ఇచ్చారు. గతంలోనూ ఆదరణ పేరుతో మిషన్ పంపిణీ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం మహిళలను వంచించారు. వైయస్ జగన్ హయాంలో మహిళలను తలెత్తుకుని జీవించేలా పథకాలను రూపొందించడం జరిగింది. ఈబీసీ నేస్తం, జగనన్న చేయూత, ఆసరా, అమ్మ ఒడి పథకాల ద్వారా మహిళలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచారు. బీసీల జీవితాల్లో వెలుగులు నింపితే, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీలను అడ్డం పెట్టుకుని భారీ దోపిడీకి పాల్పడుతోంది. ఈ సమావేశంలో జిల్లా అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు పాల లావణ్య, నెల్లూరు రూరల్ మహిళా విభాగం అధ్యక్షురాలు పి. రమాదేవి, మహిళా నాయకురాళ్ళు భషీరా, హైమవతి, నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం ఫుల్ అభివృద్ధి నిల్

### - మంత్రి తీరుపై మండిపడ్డ ఊటుకూరు నాగార్జున

### - ప్రచార ఆర్భాటమే నగరానికి ఇచ్చేసిందేమీ లేదు



**నెల్లూరు రూరల్, మే 10, ప్రభా తవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీ నగర నియోజకవర్గం కార్యాల యం లో వైసీపీ జిల్లా యువజన అధ్యక్షులు కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. నెల్లూరు నగరానికి మంత్రి నారాయణకు పబ్లిసిటీ పిచ్చి పట్టుకుం దన్నారు. అందుకే భగత్ సింగ్ కాలనీ లో 1400 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తున్నామని.. డప్పు కొట్టుకుంటున్నాడని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో భగత్‌సింగ్ కాలనీకి వరదలు వచ్చిన సమయంలో మా నాయకుడు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చి కాలనీవాసుల పరిస్థితిని చూసి.. వరదల నుంచి శాశ్వత రక్షణ కల్పించేలా 100 కోట్ల రూపాయలు రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం మంజూరు చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలోనే అక్కడ 3500 కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వవలసిందిగా జగన్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించడంతో వారందరికీ ఆరోజే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. కేవలం వైసీపీ ప్రభుత్వంలోని.. 90 రిటర్నింగ్ వాల్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ లోపల ఎన్నికలు రావడంతో.. పనులు కొంత ఆలస్యం అయ్యాయన్నారు. ప్రస్తుతం భగత్ సింగ్ కాలనీ వద్ద రిటర్నింగ్ వాల్ పనులు పూర్తి కావడంతో వైసిపి వాళ్ళకి ఈ క్రెడిట్ ఎక్కడ వెళ్తుందా అన్న భావనతో మంత్రి నారాయణ ఆగ మేఘాల మీద ఇళ్ల పట్టాల కార్యక్రమాన్ని తెరమీదకు తెచ్చారన్నారు. ఆరోజు వైసిపి ప్రభుత్వంలో రిటర్నింగ్ వాల్ నిర్మాణం జరగకుండా బాధితులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఉంటే ఈరోజు మంత్రి నారాయణ పేద ప్రజలకు ఇళ్ళ పట్టాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టేవారా అని ప్రశ్నించారు. ఏది ఏమైనా అక్కడ స్థానికులకు ఇళ్ల పట్టాలివ్వడం.. సంతోషకరమన్నారు 2019 - 24 ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ కాలంలోలోనే.. నెల్లూరు నగరంలో అభివృద్ధి జరిగిందని.. దీనికి తెలుగుదేశం పార్టీ నేతలు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నెల్లూరులో పార్కుల మంత్రిగా పిలిపించుకునే నారాయణ.. వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన 13 డివిజన్‌లోని మూడు పార్కులను తాను అభివృద్ధి చేసినట్టుగా బిల్డప్ ఇచ్చుకుంటున్నాడని అన్నారు. 13వ డివిజన్‌లో మూడు పార్కుల్లో వైసిపి ప్రభుత్వం లోనే పూర్తిస్థాయిలో పనులు పూర్తయినప్పటికీ.. ఎన్నికల్లో టిడిపి గెలిచిన తర్వాత మంత్రి నారాయణ ఆ పార్కులో పనిచేస్తున్న సిబ్బందిని బలవంతంగా తొలగించి.. ఈరోజు ఆ పార్కులను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఈరోజు మళ్లీ 13 డివిజన్‌లో తన పార్టీ నాయకులకు 50 లక్షల రూపాయల కాంట్రాక్ట్ పనులు అప్పగించి, వారి నాయకులకు లబ్ది చేకూరే విధంగా, వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు ఒక్క పార్కుల అభివృద్ధి పనుల్లోనే ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంటే.. మిగిలిన పనుల్లో మంత్రి నారాయణ ఇంకా ఎంత అవినీతికి పాల్పడుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈరోజు నెల్లూరులో తాము చేసిన అభివృద్ధి పనులకు రంగులు వేసుకోవడం తప్ప.. మంత్రి నారాయణ ఒక్క అభివృద్ధి పనైనా చేశారా చెప్పాలన్నారు. గత ఐదేళ్లలో నెల్లూరు నగరంలో తాము చేసిన 100 అభివృద్ధి పనులు చెప్పేందుకు మేము సిద్ధంగా ఉన్నామని 2014 - 19 ఐదేళ్ల కాలంలో మంత్రి నారాయణ సక్రమంగా చేసిన ఒక్కఅభివృద్ధి పనినైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. మేము శంకుస్థాపన చేసి.. పనులు పూర్తయిన నిర్మాణాలకు ఈ రోజు తెలుగుదేశం పార్టీ నేతలు రిబ్బన్ కట్ చేసుకుంటున్నారే తప్ప వారు సొంతంగా చేసింది ఏమీ లేదన్నారు.నిజంగా టిడిపి నేతలు.. ప్రజలకు మంచి చేసే వారైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి లాంటి పథకాలు అమలు చేసి అప్పుడు టిడిపి నేతలు మాట్లాడాలని హితవు పలికారు.

## తల్లిదండ్రులను గౌరవించాలి : సూపర్వైజర్ నిర్మల



**కొడవలూరు, మే 10, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎన్టీఆర్ సెంటర్ అంగన్వాడి కేంద్రంలో తల్లికి వందనం కార్యక్రమం సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిబిడ్డ తల్లిదండ్రులను గౌరవించే విధానాన్ని తెలుసుకోవాలి తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందని అవగాహన కల్పించారు. అనంతరం చిత్రలేఖనం ఏర్పాటుచేసి తెలియజేశారు. తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఎండల తీవ్రతకు సదుపాయాలు కల్పించాలి



**విడవలూరు, మే 10, ప్రభాతవార్త:** మండలంలోని ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కూలీలు వేడుకుంటున్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన పనులు చేసే కూలీలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని మండల అధికారులు మహాత్మ జాతి ఉపాధిపథకం సంబంధించి కూలీలకు అందించే సదుపాయం కూలీలకు కల్పించాలని వేడుకున్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి



**మనుబోలు మే 10 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని యాచవరం గ్రామంలో నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారజామున జరిగింది. స్థానికుల కథనం మేరకు యాచవరం గ్రామంలో గేదెల కోసం వెళ్ళి రాపూరు వీరాస్వామి (65) అనే వ్యక్తి కాలు జారి ఏరులో పడి మృతి చెందాడు.దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. గ్రామంలో విషాధ చాయలు అలముకున్నాయి. మృతునికి భార్య లక్ష్మమ్మ వారికి కుమార్తె కొడుకు ఉన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్



**కొడవలూరు, మే 10, ప్రభాతవార్త :** మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. పొలాలు మట్టి తరలింపు తప్పనిసరిగా సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు తెలియపరచి అనుమతులు పొందాలి, ఆక్రమణకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

## బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ





**వింజమూరు, మే 10, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో నీలగిరి పర్వతంపై కొలువుదీరి ఉన్న శ్రీ గృహ మల్లేశ్వర శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయం మాజీ చైర్మన్ ఎల్‌సీ కొండారెడ్డి ధర్మ పత్నికాంతమ్మలు ముందుగాఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమై 17వ తేదీ వరకు జరుగున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు అంకురార్పణ ఉభయ కర్తలుగా అంకినపల్లి శివశంకర రెడ్డి, నీలవేణి దంపతుల కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ అర్చకులు పరంకుశం సత్య నారాయణచారిలో శ్రీనివాస చార్యులు తిరుమల తిరుపతి దేవస్థానం వైకానస ఆగమ పండితులు శ్రీ నారాయణ విష్ణువర్ధనాచార్యులు ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎల్‌సీ కొండారెడ్డి, ధర్మకర్త మండలి సభ్యులు గ్రామ పెద్దలు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## ఎమ్మెల్యేకు ఆత్మీయ ఆహ్వానం



**వింజమూరు, మే 10, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానన్ని అందించారు. 14వ తేదీన జరగనున్న కళ్యాణోత్సవ కార్యక్రమానికి తప్పక హాజరు కావాల్సిందిగా ఆయన, గ్రామపెద్దలు అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, బోగిరెడ్డి నరసింహారెడ్డి, అన్నపురెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఇతర పెద్దలతో కలిసి ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

## వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు



**కోవూరు, మే 10 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాన్ని కనులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పున: నిర్మాణ దాత కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సిడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మీ దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

### - మాజీ ఎమ్మెల్యే బుర్రా



**కందుకూరు, మే 10, ప్రభాతవార్త** పార్టీ కోసం అహర్నిశలు కష్టించి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని సముచిత స్థానం కల్పిస్తుందని మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదనయాదవ్ అన్నారు. పట్టణంలో పామూరు రోడ్డులోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శనివారం కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ లీగల్ వింగ్ జాయింట్ సెక్రటరీగా దాసరి మాల్యాద్రి నియామకం పార్టీకి శుభపరిణామం అని అన్నారు. కష్టించి పని చేసే ప్రతి ఒక్కరికి పార్టీ అధినేత జగన్ గుండెల్లో పెట్టి చూసుకుంటారని అన్నారు. దేశం కోసం అమరుడైన మురళి నాయక్ పట్ల జగన్ బాధ్యతగా వ్యవహరించిన తీరు నిదర్శనం అని అన్నారు. భారత - పాకిస్తాన్ యుద్ధంలో అమరుడైన మురళీనాయక్ త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ స్థానిక పామూరు రోడ్డులోని కార్యాలయంలో విచ్చేసిన బుర్రా మధుసూదనయాదవ్ మాట్లాడుతూ యుద్ధంలో మురళీ నాయక్ చూపించిన తెగువ, ఆయన త్యాగం దేశంలోని ప్రతి పౌరునికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ వింగ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన దాసరి మాల్యాద్రిని దుశ్శాలువాతో సత్కరించారు. జిల్లా జనరల్ సెక్రటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిశోర్, రాష్ట్ర బూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా సెక్రటరీ చీమల వెంకట రాజా, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర దేవేష్, బీసీ వింగ్ అధ్యక్షులు అనాబత్తిని నారాయణ, గ్రీవెన్స్ వింగ్ అధ్యక్షులు ఎరమాల నాగభూషణం, నాయకులు తలపనేని గోపి, ఎద్ద మాధవరెడ్డి, షేక్ రహీమ్, వెంకట్రావు, కావులూరి మధు, అప్పనబోయిన రాజేష్, షేక్ అబ్దుల్ కలాం, బి.జయరావు, శ్రీరామ కుమారస్వామి, మదన్‌మోహన్, బాబు, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీలో నాలుగు గడ్డివాములు దగ్ధం





**అల్లూరు, మే 10, ప్రభాతవార్త:** గిరి జన కాలనీలో కొన్ని గంటల వ్యవ ధిలో నాలుగు గడ్డివాములు శుక్ర వారం అర్ధరాత్రి దగ్గమవడంతో స్థానిక గిరిజనులు భయాందోళనకు గురయ్యారు స్థానికులు వివరాల మేరకు అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట మజర లోని ఎలాంటి కక్షలు కార్పన్యాలు గొడవ లు లేని మూర్తి రాజు సంఘం గిరిజన కాలనీలో కొన్ని గంటల వ్యవధిలో దూర దూరంగా ఉండే నాలుగు గడ్డివాములు శుక్రవారం అర్ధరాత్రి 9 గంటల ప్రాంతంలో కాలి బూడిదవడంతో గిరిజనులు భయాందోళనకు గురయ్యారు తలుపల ప్రసాద్. తలపల సీనయ్య కు చెందిన 20 ఎకరాల గడ్డివామి. మళ్లీ కళావతి అనే మహిళ రైతుకు చెందిన 30 ఎకరాల గడ్డివాములు పూర్తిగా కాలిపోవడంతో ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటిచ్చారని ఒక్కో గెడ్డివాముకు చాలా దూరం ఉందని ఇది ఎవరో కక్షపూరితంగా చేసిన పని అని గ్రామస్తులు భావించి గిరిజన కాలనీవాసులందరూ మాకు రక్షణ కల్పించాలని అల్లూరు పోలీస్ స్టేషన్ కు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఫిర్యాదు చేశారు కావలి సిఐ పాపారావు. అల్లూరు ఎస్సై కిషోర్ బాబు సంఘటన స్థలా నికి చేరుకొని పరిశీలించి ఇది స్థాని కులు చేసిన పని అని నింది తుల్ని త్వరగా పట్టుకుంటామని తెలి పారు టిడిపి నాయకులు బండి అమర్‌రెడ్డి. అలగర రమ ణయ్య గడ్డివాములు కాలిపోయిన రైతు లను ఓదార్చారు

## వేసవిలో గర్భవతులు, బాలింతలు తగిన జాగ్రత్తలు వహించాలి



**కందుకూరు, మే 10, ప్రభాతవార్త** వేసవిలో గర్భవతులు , బాలింతలు తగిన జాగ్రత్తలు వహించాలని లింగసముద్రం అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ ఏవీ రాధా దేవి తెలిపారు. మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలో జంపాలవారిపాలెం గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధామాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని, శిశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యకర్త పి.శ్రీదేవి, గర్భవతులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## వేడుకగా పోలేరమ్మ తల్లి జయంతి ఉత్సవం



**బుచ్చి మే 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కాశీపాళెంలోని పోలేరమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మతల్లికి ప్రత్యేకంగా వేపమండల తోరణాలు కట్టి, అమ్మవారికి విశేష పూలతో అలంకరించారు. విద్యుత్ దీపాలతో అమ్మవారి ఆలయాన్ని అలంకరించారు. గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, రాష్ట్ర చేనేత సొసైటీ డైరక్టర్ మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, టిడిపినాయకులు మోర్ల మురళీ, గుత్తా శ్రీనయ్య, దుగ్గిశెట్టి హరినాద్, సుమన్, వైైసీపీ నాయకులు కాలేష్ , అక్బర్ , సందాని, సుభాని పోలేరమ్మ తల్లి భక్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు



స్వాగత శుభాకాంక్షలు
Apollo SPECIALITY HOSPITALS NELLORE
ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వైద్య నిపుణులు
డా॥ B.L.పవన్‌కుమార్ రెడ్డి
MBBS, DNB (General Medicine)
DrNB (Medical Gastroenterology)
Consultant Interventional Gastroenterology & Hepatologist
ప్రత్యేకతలు
- కడుపు నొప్పి
- రక్త విరేచనాలు
- వికారము, వాంతులు
- రక్తవాంతులు
- మింగడంలో ఇబ్బంది
- కడుపులో గడ్డలు
- ఎగశ్వాస
- మలద్వారంలో మంట
- రక్తహీనత
- మొలలు, లూటీలు
- మలంలో మార్పులు
- పిత్తాశయంలో రాళ్ళు
అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి.
అపోలో స్పెషాలిటీ హాస్పిటల్స్
ముత్తుకూరు రోడ్, నెల్లూరు. Ph : 0861-666 7 333, 235 8 333

## చైన్ స్నాచింగ్ గ్యాంగ్‌ను అరెస్టు చేసిన మనుబోలు పోలీసులు





**మనుబోలు మే 10 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని వీరంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద శనివారం వాహనాలను తనిఖీ చేస్తున్నప్పుడు నలుగురు వ్యక్తులు పోలీసులును చూసి పారిపోవడాన్ని గమనించి వారిని పట్టుకున్నారు. వారు చైన్‌లు దోచుకునే దొంగలని తేలింది. వీరు మంగాపురం హేమంత్, గూడూరు నరసింగరావు పేట రాగిపాటి శివమణి, సైదాపురం మండలం చాగణం గ్రామం కంకి శ్రీహరి, గూడూరు మాలవ్యనగర్, దువ్వూరు మహేష్ గూడూరు జానకిరాంపేట వాసులుగా గుర్తించారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. గత సోమవారం మనుబోలులోని పిడూరు రోడ్డులోఓ వృద్ధ మహిళ చన్ను రమణమ్మ మెడలో చైను దొంగించింన విషయం విదితమే ఆమె భర్త చన్ను బాలకృష్ణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లూరు జిల్లా ఎస్పి కృష్ణాకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి సౌజన్య సూచనల మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు ఆద్వర్యంలో పొదలకూరు సిఐ ఏ.శివరామకృష్ణారెడ్డి, మనుబోలు ఎస్ఐ శివ రాకేష్ మరియు సిబ్బంది కలిసి బృందాలుగా ఏర్పడి వీరిని పట్టుకోవడం జరిగిందని, వీరి ముఖ్య ఉద్దేశం వృద్ధ మహిళలు, ఒంటరి మహిళలను ఎంచుకొని వారి ఒంటి మీద బంగారాన్ని అంచనా వేసి ఎవరు లేని సమయంలో దోపిడికి పాలుపడుతారని తెలిపారు. మండలంలోని ప్రజలు ఎవ్వరైనా అనుమానితులు తిరుగుతున్న కొత్త వ్యక్తులు గురించి పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. వేసవి శెలవలకు ఊర్లకు వెళ్ళేవారు పోలీస్‌స్టేషన్‌లో తెలియజేస్తే మా సిబ్బంది రౌండ్స్‌కి వచ్చినప్పుడు ఆ ఇంటిని గమనిస్తామని ఎస్ఐ తెలిపారు. ఈ కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన సిఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐ శివరాకేష్ మరియు సిబ్బంది ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మణి, ఖాజాహుసైన్ సురేష్, ముకేష్, మాధవరావు రమేష్ , శివలను ఎస్పి కృష్ణకాంత్ అభినందించి రివార్డు అందజేయడం జరిగింది. మొత్తం 14 సవర్ల రికవరీ చేసినట్లు తెలిపారు.

## దేశ రక్షణ నిధికి ప్రవీణ్ రూ.25వేలు విరాళం



**కందుకూరు, మే 10, ప్రభాతవార్త** దేశ రక్షణ నిధికి కాకుమాని ప్రవీణ్ కుమార్ రూ. 25వేలు విరాళం ఇవ్వడం ఎంతో అభినందనీయమని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం కందుకూరు టీడీపీ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జ్యువెలర్స్ యజమాని కాకుమాని ప్రవీణ్ కుమార్ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రక్షణ కోసం 24 గంటలు అప్రమత్తంగా ఉండే మన సైనికుల ధైర్య సాహసాలను మనం ఎప్పటికీ మరచిపోవద్దు, వారు కాపాడే గౌరవంతోనే మనం కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడుపుతున్నాం. దేశ భద్రత కోసం మనం చేసే సహాయం, విరాళాలు వారికి అండగా నిలుస్తాయని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ రక్షణ వ్యవస్థ బలోపేతంగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు వెంకట సుధాకర్, తాత లక్ష్మీ నారాయణ, కోట వెంకట నరసింహం, కంకణాల వెంకటేశ్వర్లు, కొత్త నరేంద్ర, ఇన్నమూరి నరసింహ, పబ్బిశెట్టి వరదరాజు, కటకం నరసింహారావు, గుర్రం అల్లూరయ్య, ఇస్కాల మధు, మద్ది ప్రసాద్, చల్లగాలి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాగవరమ్మ ,శ్రీపోలేరమ్మ సన్నిధిలో కుంభాభిషేకం



**సంగం మే 10 ప్రభాతవార్త** సంగం మండలం కొరిమెర్ల గ్రామంలోని శ్రీ నాగవరపమ్మ, శ్రీపోలేరమ్మ ఆలయంలో కుంభాభిషేకం, జాతర మహోత్సవ పూజలు వైభవంగా ప్రారంభయ్యాయి. అమ్మవారికి ప్రత్యేకా భిషేకలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు గణపతి పూజ, రక్షా బంధనదారణ, నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. మూడు రోజులుపాటు కుంభాభిషేకం జాతర మహోత్సవాలు జరుగుతాయి. వడ్లమాని చిన్న కొండ స్వామి నాయుడు ,గద్దె మాల్యాద్రి యాదవ్ దంపతులు ఈ మహోత్సవాలకు కార్యనిర్వాహకులుగా వ్యవహారించారు.

## మాల మహానాడు జిల్లా అధ్యక్షులు వాదనల వెంకటరమణని కలిసిన నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు



**నెల్లూరు సిటీ, మే 10, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఉన్న 37 మండలాల్లో 14 మండలాల నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై జరిగిన అవినీతిపై నెల్లూరు నగరంలో ఉపాధి శ్రామికులతో భారీ నిరసన ర్యాలీ చేపడుతున్నామని శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు జిల్లా మాల మహానాడు అధ్యక్షులు, నెల్లూరు డివిజన్ వెట్టి చాకిరి నిర్మూలన చట్టం విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వాదనాల వెంకటరమణను కలిసి ఉపాధి హామీ పనుల అవినీతిపై పోరాటం కరపత్రాన్ని అందజేసి మద్దతు తెలపాలని కోరిన నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 - 2024 ఆర్థిక సంవత్సరం గాను సామాజిక తనిఖీలో భాగంగా స్టేట్ చీఫ్ విజిలెన్స్ అధికారి ఇచ్చిన రిపోర్టు ఆధారంగా కలువాయి మండలం, చిన్న గోపవరం గ్రామంలోనే ఎస్సీ, ఎస్టీ వర్గాల పేర్లపై 162 బోగస్ జాబ్ కార్డు సృష్టించి లక్షల రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్న విషయంపై నేషనల్ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. జిల్లాలో దాదాపు 7,30000 పైగా ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ పోరాటాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబానికి నూతన జాబు కార్డులు, కుటుంబంలో ఒక వ్యక్తి కనీసం వంద రోజులు ఉపాధి పథకం కింద 30 వేల రూపాయలకు పైగా వారి బ్యాంకు ఖాతాకు జమ చేసే విధంగా నెల్లూరు నగరంలో నిరసన ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పనుల నిజ నిర్ధారణ కమిటీ జిల్లా సభ్యులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ శేషం సదర్శన్, చిన్న అంజీల్ పాల్గొన్నారు.

## కోనలో స్వామి,అమ్మవార్లకు సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం





**పెంచలకోన(రాపూరు), మే10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా శనివారం ఉదయం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి, ఉభయ దేవేరులతో ప్రత్యేకంగా పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), శాస్త్రోక్తంగ నిర్వహించారు. ఇందులో బాగంగా స్వామి ఆరి ఆస్థాన మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచదార వంటి పంచామృతాలతో పాటు, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం), శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్య క్రమంలో పాల్గొని స్వామి వారి అభిషేకాన్ని తిలకించారు. బ్రహ్మోత్సవాల సేవా కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, పలువురు సేవా కమిటీ సభ్యులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, తిరుమల వేద పాఠశాల పంచారాత్ర ఆగమపండితుడు రామానుజాచార్యులు, గుండ్లూరు శశి స్వామి తదితరులున్నారు

## గ్రామీణ వైద్యాన్ని పునరుద్ధరించేందుకు విలేజ్ క్లినిక్ ఉమెన్‌ఫోర్స్ కన్వీనర్ సి.శారద

**కావలి, మే10 ప్రభాతవార్త** గ్రామీణ వైద్యాన్ని పునరుద్ధరించేందుకు విలేజ్ క్లినిక్, ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం కొనసాగించి పేదలను ఆదుకోవాలని ఉమెన్‌ఫోర్స్ కన్వీనర్, వివిధ సంఘాల బాధ్యురాలు, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారద తెలిపారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రజా ప్రయోజనకర విధానాలను కొనసాగిస్తే ప్రజాభిమానం పొందినట్లేనన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం పేదప్రజలకోసం ఏర్పాటుచేసిన విలేజ్ క్లినిక్, ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని కొనసా గించాలని ఆమె కోరారు. దీనివలన గ్రామాలలో ప్రజలకు సులువుగా వైద్యం తక్షణమే అందుతుందన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, బి.పి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఎంతో మేలుచేసినట్లు అవుతుందన్నారు. ఏరియా వైద్యశాలలకు వెళ్లే అవసరం వచ్చేదాక ఈ విధానాన్ని కొనసాగించి గ్రామీణ వ్యాధిగ్రస్తులకు వైద్యసహాయం అందించాలన్నారు. తక్షణమే మూతపడిన విలేజ్ క్లినిక్‌ను గ్రామీణప్రజలకు అందుబాటులోకి తెచ్చి ప్రజలకు ప్రభుత్వం దగ్గర అవుతుందన్నారు. పేదలు ప్రయోజనం పొందుతారన్నారు.

## కోనలో బంగారు హనుమంత వాహనంపై ఆలరించిన నృసింహుడు



**పెంచలకోన(రాపూరు), మే10ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా శనివారం రాత్రి స్వామివారు బంగారు హను మంత వాహనంపై రామావతారంలో కోనలో విహరిస్తూ భక్తులను ఆలరించారు. ఇందులో బాగంగా సాయంత్రం స్వామి ఊంజల్ సేవ అనంతరం రాత్రి 9 గంటలకు స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా ఆలంకరించి బంగారు హనుమంత వాహనంపై వుంచి అర్చక స్వాములు పూజలు నిర్వహించారు. అనంతరం బాజా, భజంత్రీలు, మంగళవాయిద్యాలు, గిరిజన మేళాల నడుమ భక్తులు గోవింద నమస్మరణల మద్య స్వామి వారికి బంగారు హనుమంత వాహన క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి క్షేత్రోత్సవం వెంట పెంచలో గోవిందా అంటూ గోవింద నామస్మరణలు చేస్తూ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల సేవా కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## వసతి గృహాలలో మలాథిన్ పిచికారి



**సీతారామపురం మే 10 ప్రభాతవార్త** జిల్లా ఉన్నతాదికారుల ఆదేశా ప్రకారం సీతారామపురం మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలలో మలాథిన్ పిచికారి చేస్తున్నామని మలేరియా సభ్యుల అధికారి నౌషద్ తెలిపారు. శనివారం సీతారామపురం మండలంలోని అయ్యవారిపల్లి ఆదర్శ పాఠశాల, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో దోమల నివారణకు 25 శాతం మలాథిన్ పోకల స్ప్రే చేయడం జరిగింది. దోమల వల్ల వచ్చే మలేరియాను అరికట్టడానికి విద్యార్థులు నిద్రించే గదులలో పిచి కారి చేయించామని అన్నారు. వేసవి శెలవల అనంతరం వసతి గృహాలకు విద్యార్థులు వచ్చేలోపు మాలథిన్ పిచికారి పూర్తి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మజీద్, ఎంపిహెచ్ఏలు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన బోరు మరమ్మత్తులు



**సీతారామపురం మే 10 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని బసినేని పల్లి గ్రామంలో బోరునీరు అందకపోవడంతో ఈ వేసవి కాల దృష్ట్యా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శని వారం ఈవిషయం తెలుసుకొని ఇంజనీరింగ్ సహాయకులు బాలినేని ప్రవీణ్‌కుమార్, స్పందించి దగ్గర వుండి బోరు మరమత్తులు నిర్వ హించారు. ఈ విషయంపై గ్రామం పరిధిలో హర్షం వ్యక్తపరచారు. 2 వ శనివారం విధి నిర్వహణకు శెలవు అయినప్పటికి ప్రజల పట్ల బాధ్యత రహితంగా వ్యవహారించిన ఇంజనీరింగ్ సహాయకులు ప్రవీ ణ్‌కుమార్‌కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకొల ను సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## కందుకూరులో ఘనంగా పీవీ రావు జయంతి వేడుకలు

**కందుకూరు, మే 10, ప్రభాతవార్త** కందుకూరు డివిజన్ మాల ఉద్యోగులు, మాల మహానాడు ఆధ్వర్యంలో శనివారం పీవీ రావు 72వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం కేక్ కట్ చేసి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కట్టా రమేష్, చెక్క సింగయ్య, డిసీహెచ్ మాలకొండయ్య, మద్దాల రామారావు, మెడబలిమి శ్రీనివాసులు, పొనుగోటి ప్రభాకర్, జంగాల శ్రీమిత్, పంది కోటేశ్వరరావు, బడుగు నరసింహం, మన్నెం కిరణ్ కుమార్, కట్టా రమేష్, నల్లపు చంద్రశేఖర్, దాసరి రమణయ్య, జే.రింకు, ఎస్.లోకేంద్ర, శరత్‌బాబు, మల్లిఖార్జున, రవి, కుమార్, గోళ్ళ నాగరాజు, చనమాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.